# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
18-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 16

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# కోమటిరెడ్డిపై జానారెడ్డి రాజకీయం

**రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవికి జానా ఎర్త్**

ప్రభుత్వ ముఖ్య సలహాదారు పదవి ఆశిస్తోన్న జానారెడ్డి

ఒకే జిల్లా నుంచి నలుగురికి ముఖ్య పదవులా?

నల్గొండ జిల్లాలో రెడ్డి సామాజికవర్గానికే ప్రాధాన్యమా?

జానారెడ్డి లేఖతో ఆగిన మంత్రివర్గ విస్తరణ

అధిష్ఠానానికి తలనొప్పిగా మారిన పదవుల పంపిణీ

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో



తెలంగాణ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు తీవ్రమయ్యాయి. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్‌లో వర్గపోరు తారాస్థాయికి చేరింది. నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ నేత జానారెడ్డిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పబ్లిక్ మీటింగ్‌లోనే టార్గెట్ చేయడం ఈ తీవ్ర దుమారానికి కారణమైంది.

మిగతా 2లో

## కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు

2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే

డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని..

3లో

## సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు

హైదరాబాద్ ఇడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు

మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు.

మిగతా 2లో

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన కర్మ మాకు లేదు

ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు

సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ-ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు

మిగతా 2లో

# జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి

ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం

సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు.

మిగతా 2లో

## ఇద్దరు కొడుకుల గొంతుకోసి చంపి.. తల్లి ఆత్మహత్య

గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో ఘటన

తేజస్విని మానసిక పరిస్థితి సరిగ్గా లేదంటున్న స్థానికులు

కొడుకుల కంటి సమస్యలను తట్టుకోలేక చంపానంటూ లేఖ

మిగతా 2లో

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా

గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన



2లో

## మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని

## రెండో రోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ


చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి

పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై



2లో



## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

## ముందే వస్తానని... డుమ్మా కొట్టిన విజయసాయి

సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం

మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపి



9లో

# కోమటిరెడ్డిపై జానారెడ్డి రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

తనకు మంత్రి పదవి రాకుండా జానారెడ్డి కుట్రలు చేస్తున్నారని రాజగోపాల్ రెడ్డి బహిరంగ విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యల వల్ల జానారెడ్డే కోమటిరెడ్డికి చెక్ పెట్టారన్న పుకార్లు ఎక్కువ అయ్యాయి. అయితే ఈ విషయంలో సొంత పార్టీ నేతలే మరో షాకింగ్ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెబుతుండటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి మంత్రులుగా వ్యవహరిస్తున్నారు. అయితే జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న జానారెడ్డి ఈసారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉన్నారు. అయితే ఆయన ఇద్దరు కుమారుల్లో ఒకరు నల్గొండ ఎంపీగా, మరొకరు నాగార్జున సాగర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. అయినా కూడా జానారెడ్డి మరో కీలక పదవి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా తనను నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారని, ఇదే ఇప్పుడు అసలు సమస్యకు కారణమని సమాచారం.

## చిచ్చుపెట్టిన జానా రెడ్డి లేఖ !

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆది నుంచి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. కేబినెట్ విస్తరణ జరిగితే ఆయనకు మంత్రి ఖాయమనే భావన అందరిలో ఉంది. ఈ నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అదే సామాజికవర్గానికి చెందిన జానారెడ్డికి ప్రభుత్వ ముఖ్య సలహాదారు పదవికి ఎసరు వచ్చే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. ఒకే జిల్లా నుంచి ఒకే సామాజిక వర్గానికి చెందిన నలుగురికి ప్రభుత్వంలో ముఖ్య పదవులు ఇస్తే అటు పార్టీలో, ఇటు ప్రజల్లో వ్యతిరేకత వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. దీంతో ఎలాగైనా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా చేయాలనే ఎత్తుగడను జానారెడ్డి తెరపైకి తెచ్చారని సమాచారం. ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కేబినెట్‌లో ఛాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానానికి జానారెడ్డి లేఖ రాశారన్న వాదనలు విన్పిస్తున్నాయి. అయితే జానారెడ్డి రాసిన లేఖ పార్టీలో పెద్ద దుమారమే లేచింది. మంత్రివర్గ విస్తరణను సైతం అధిష్ఠానం పక్కనబెట్టింది.

## మండిపడుతున్న రాజగోపాల్‌రెడ్డి!

ఇదిలా ఉంటే జానారెడ్డి లేఖ రాయడంపై రాజగోపాల్ రెడ్డి బహిరంగంగానే ధ్వజమెత్తారు. జానారెడ్డికి 25 ఏళ్ళు మంత్రి పదవి అనుభవించినప్పుడు ఇతర జిల్లాల గురించి గుర్తుకు రాలేదా అని సూటిగా ప్రశ్నించారు. పార్టీలో ధర్మరాజు గా ఉండాల్సిన జానారెడ్డి ధృతరాష్ట్రుడి గా వ్యవహరిస్తున్నాడంటూ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. అయితే మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చిన అధిష్ఠానం నిజంగా రాజగోపాల్ రెడ్డికి అవకాశమిస్తుందా లేక జానారెడ్డి రాసిన లేఖతో పక్కన పెట్టేస్తుందో తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. అంతేకాదు రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం ఈ ఇద్దరు నేతల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆ పార్టీ కేడర్ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

# తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన వి సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు-,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు-వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చారణ

# మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు-చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

# ఇద్దరు కొడుకుల గొంతుకోసి చంపి.. తల్లి ఆత్మహత్య

జీడిమెట్ల: కడుపున పుట్టిన ఇద్దరు కొడుకుల గొంతుకోసి చంపింది ఓ తల్లి. ఆపై తను కూడా అపార్ట్‌మెంట్‌లోని 5వ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాజులరామారంలోని బాలాజీ లేఅవుట్‌లో చోటు చేసుకుంది. బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పరిధిలోని చోడవరం గ్రామానికి చెందిన గాంధ్ర వెంకటేశ్వరరెడ్డి భార్య తేజస్విని(35), ఇద్దరు కుమారులు ఆశిష్ రెడ్డి(7), హర్షిత్‌రెడ్డి(5)లతో కలిసి బాలాజీ లేఅవుట్‌లోని సహస్ర మహేష్ హెయిట్స్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌నంబర్ 204లో ఉంటున్నారు.వెంకటేశ్వరరెడ్డి బొంతపల్లిలోని ఓ పరిశ్రమలో నాలుగేళ్లుగా పనిచేస్తున్నాడు. పిల్లలిద్దరూ స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో 1వ తరగతి, నర్సరీ చదువుతున్నారు. గురువారం ఉదయం వెంకటేశ్వరరెడ్డి డ్యూటీకి వెళ్లగా, ఇంట్లో తేజస్విని, పిల్లలు ఉన్నారు. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో తేజస్విని అపార్ట్‌మెంట్ పైనుంచి దూకడంతో పెద్ద శబ్దం వచ్చింది. ఇది విన్న అపార్ట్‌మెంట్ వారు వెళ్లి చూడగా, తేజస్విని



అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. వెంటనే అపార్ట్‌మెంట్ వాసులు సెకండ్ ఫ్లోర్‌లోని తేజస్విని ఇంట్లోకి వెళ్లి చూడగా, కిచెన్‌లో ఆశిష్ రెడ్డి అప్పటికే మృతి చెంది రక్తపుమడుగులో పడి ఉండగా, హర్షిత్‌రెడ్డి కొనప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నాడు. వెంటనే అపార్ట్‌మెంట్ వారు హర్షిత్‌ను షాపూర్‌నగర్‌లోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. సంఘటన జరిగిన పరిసరాలను పరిశీలిస్తే...తేజస్విని తన ఇద్దరు కొడుకులను విచక్షణారహితంగా చంపినట్టు ఉందని స్థానికులు చెప్పారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వచ్చిన బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, అడిషనల్ డీసీపీ హన్మంత్‌రావు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌లు వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**8 పేజీల లేఖ స్వాధీనం**

తేజస్విని ఉంటున్న ఫ్లాట్‌లో పోలీసులకు 8 పేజీల ఓ లేఖ దొరికింది. అందులో తన ఇద్దరు పిల్లలకు కంటి సమస్య ఉందని, రెండు గంటలకు ఒకసారి కంట్లో మందు వేయకుంటే పిల్లలు నొప్పితో ఏడుస్తారని...దేవుడా నా పిల్లలకు ఎందుకు ఇంత బాధను ఇచ్చావు అని రాసి ఉంది. తనను అందరూ పిచ్చిది అంటున్నారని, ఆ మాటలు భరించలేకపోతున్నానంటూ ఆ లేఖలో పేర్కొంది.

# జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు.

# ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ-చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి.

# సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు

(మొదటి పేజీ తరువాయి)

ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న

క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

# నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఏటా ఏప్రిల్ 18న ప్రపంచ వారతస్వ దినోత్సవాలు జరుపుకుంటున్నాం. పురాతన కట్టడాల పరిరక్షణ కోసం ఏటా ఏప్రిల్ 18వ తేదీన వారసత్వ కట్టడాల పరిరక్షణ, వారసత్వ కట్టడాలను రక్షించుకోవాలని అవగాహన, ప్రచారం కోసం 1982లో మొదట ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మోనుమెంట్స్ అండ్ సైట్స్ (ఐకోమస్) ప్రారంభించగా, దాన్ని యునెస్కో 1983లో గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కట్టడాల్లో ఉత్సవాలను నిర్వహిస్తోంది. గతంలో రామప్ప నిర్మించి 800 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో ఆల యంలో ఉత్సవాలు నిర్వహించగా యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా ప్రకటించిన తర్వాత రామప్పతో పాటు దేశంలోని 40 ప్రపంచ వారసత్వ కట్టడాల్లో వేడుకలు నిర్వహించారు. ఇక నుంచి ఏటా రామప్పలో ఉత్సవాలు జరుగనున్నాయని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు.ఆదేశిక సూత్రాల్లోని వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న అప్పటి భారతదేశ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు-చేసింది. ఈ ఇంటాక్ సంస్థకు దేశవ్యాప్తంగా 190 చాప్టర్లు ఉన్నాయి. దీనికితోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## ఆయారామ్..గయారామ్
# సంస్కృతి కాంగ్రెస్‌దే

### ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పది మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని



కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతల్ని ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కడియం లక్ష్యంగా బిఆర్ఎస్ విమర్శలు

### పరస్పర విమర్శలతో రాజకీయ కాక

**జనగామ,(క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్ నేతలు విమ్మలకు పదను పెడుతున్నారు. ప్రధానింగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యలు అదేపనిగా విమర్శలు చేయడం, దానికి ధీటుగా కడియం శ్రీరి ఎదురదాడికి దిగడంతో రాజకీయం రక్తి కడుతోంది. ఇంతకాలం వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ధ శత్రువులైపోయారు. మొన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలో కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వరలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్‌కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తాయంటున్నారు. సుప్రీం తీర్పుతో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు. ఆయన



మాజీ కాక తప్పదని అంటున్నారు. అయితే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి.

# సొరగం మార్గంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

### మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు

**అచ్చంపేట,(క్రైమ్ మిర్రర్):** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్ట్‌లుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు- తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు- చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

### పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను



ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ-చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీ-చర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు-ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటి-కై-నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు-కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కెటిఆర్‌కు మతి భ్రమించింది

### అందుకే చిల్లర మాటలు మాట్లాతున్నాడు
### నోరు అదుపులో పెట్టుకోకుంటే శాస్తి తప్పదు
### కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని మండిపడ్డారు. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాం లు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు..



ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు. ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడి ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిన సిగ్గు రాలేదన్నారు.

# తార్నాక జంక్షన్‌లో నేటి నుచి రాకపోకలు

### యూటర్న్‌లు ఎత్తేసిన ట్రాఫిక్ పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గత కొన్ని రోజులుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి రానుంది. తార్నాక జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిటీ ట్రాఫిక్ పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వైపు నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారంనుంచి మే 2 వరకు ట్రయల్ రన్ నిర్వహించ నున్నారు. మొత్తం 15 రోజుల ట్రయల్ రన్ అనంతరం.. శాశ్వతంగా ఆ జంక్షన్‌ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం తార్నాక జంక్షన్ క్లోజ్ చేసి ఉండటం వల్ల ఉస్మానియా వర్సిటీ, లాలాపేట మధ్య నేరుగా రాకపోకలు సాగించే వీలు లేకుండా పోయింది. వర్సిటీ నుంచి లాలాపేట వెళ్లాలంటే తార్నాక జంక్షన్ నుంచి మెట్టుగూడ వైపు ముందుకు వెళ్లి యూ టర్న్ తీసుకోవాల్సి వస్తోంది. అలాగే.. లాలాపేట్ నుంచి వర్సిటీ వైపు రావాలంటే తార్నాక జంక్షన్ నుంచి హబ్సిగూడ వైపు ముందుకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోంది. దీంతో సమయంతో పాటు ఇంధనం కూడా వృథా కావడంతో ప్రయాణికులు నిరసలను తెలిపారు. ఇప్పటికే పెట్రోల్ ధరలు సెంచరీ దాటి చుక్కలు చూపిస్తుండగా.. ఈ యూటర్న్‌లు వాహనదారులుగా ఇబ్బందిగా మారాయి.

# గాంధీలది త్యాగాల కుటుంబం

### వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం..మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జిషీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## ఎడిటోరియల్



# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

ట్రంప్ అమెరికా అధ్యక్షుడుయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాథంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోదీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ డమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్ధీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.





# చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహతంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శతృవులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులను చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా

చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## తిరుమలలో వివిపిలకే ప్రాధాన్యం

### సామాన్యులకు దక్కని దర్శనభాగ్యం

తిరుమల,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. కంపార్ట్‌మెంట్లో నిండి బయటకు క్యూలు కదుతున్నారు. ఏటా ఇదే తంతు సాగుతోంది. విఐపిలు పదేపదే రావడంతో వారికోసం దర్శనాలను నిలిపివేస్తున్నారు. వారి రాకను నియంత్రిస్తామన్న హామీ నెరవేరడం లేదు.తిరుమల శ్రీవారిని సామాన్యులు మాత్రమే దర్శించుకునేలా ఆంక్షలు విధించాలని భక్తులుకోరుతున్నారు. రద్దీ ఉన్న సమయాల్లోనూ విఐపిలు రావడం వల్ల తీవ్రిబ్బందులు కలుగుతున్నాయని, సామాన్యులకు దర్శనం కలగడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. భక్తులు తమ ఆపదల మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని అలాంటి సమయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. అయినా దేవుడికి భక్తుడికి మధ్య అధికారుల పెత్తనం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ముందు భక్తులకు సత్వర దర్శనం కలిగేలా విఐపిలను నియంత్రించాలని అన్నారు. ఆ నిబంధనేదో ముందు ప్రజాప్రతినిధులకు విధించాలని అంటున్నారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం. కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు. ప్రశాంతతకు మారుపేరు తిరుమల.. అయితే పెత్తనం చెలాయించాలను కోవడం సరికాదు. ఇకపోతే ఇటీవల ఇక్కడ అన్యమత ప్రచారాలు, మద్యం, మాంసం తదితర విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

### ఊపిరిపీల్చుకుంటున్న రైతులు..జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ



ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు రంగం సిద్ధం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందం టున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది. పంటల నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా గిడ్డంగులు అందు బాటులో లేకపోతుండడం ఇక్కట్లకు కారణమవు తోందంటున్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులు అందుకు

# దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో బెదిరిస్తున్నవా మోడీ?

**అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు**

**ప్రతిపక్షాల గొంతును అణిచివేసేందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను లక్ష్యంగా చేసుకున్నారు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడానికి నిరసనగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడి కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుంది. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ, ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీ ని, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. ఇది పూర్తిగా బోగస్ ఛార్జ్ షీట్, బోగస్ కేసు. వాస్తవం ఏమిటంటే,12 సంవత్సరాల నాటి కేసులో ప్రభుత్వం 365వ రోజున ఎటువంటి ఆధారాలు లేనందున ఛార్జ్ షీట్ దాఖలు చేయాల్సి వచ్చిందని, ఆ కేసులో ప్రభుత్వం మనీలాండరింగ్ అభియోగం మోపింది, అక్కడ ఒక్క పైసా కూడా మార్పిడి చేయబడలేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు, ఇవ్వలేదు, ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదు. అనే కేసులో బిజెపి అవినీతి ఆరోపణలు చేస్తోంది. ఒక్క ఆస్తి కూడా బదిలీ చేయబడలేదు. యంగ్ ఇండియన్ అనేది లాభాపేక్షలేని -సెక్షన్ 25 కంపెనీ, ఇది దాని వాటాదారులలో ఎవరికీ డివిడెండ్ లేదా జీతం చెల్లించదు. నెహ్రూ జీ దేశం కోసం మూడు వార్తాపత్రికలను ప్రారంభించారు. - నేషనల్ హెరాల్డ్, నవజీవన్, క్వామి ఆవాజ్ నెహ్రూజీ కాలంలో ప్రారంభమైన ఒక వార్తాపత్రిక క్రమంగా ఆర్థికంగా బలహీనపడింది, కాంగ్రెస్ దానిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించింది, అందులో అవినీతి ఎక్కడ ఉంది అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ తప్ప మరే ఇతర పార్టీపైనా వారు ఎందుకు కేసులు పెట్టరు? బిజెపిలో చేరిన తర్వాత ఈడీ, సీబీఐ కేసులు నమోదైన వారికి ఏమైంది? ఎన్నికేసుల్లో ప్రాసిక్యూషన్ జరిగింది? దేశంలో ఎవరిపైన ఈడీ కేసులు ఉన్నాయో, వారు బీజేపీలో చేరిన వెంటనే వారి కేసులు మూసివేశారు. దీన్ని బట్టి చూస్తే ఈడీ ఒక చిలుక అని, అది బీజేపీ కోసం పనిచేస్తుందని తెలుస్తోంది. దేశం కోసం లెక్కలేనన్ని త్యాగాలు చేసిన కుటుంబంపై ఈర్ష్య తీసుకోవడం బిజెపి రాజకీయ ఎజెండా, ప్రతీకార స్ఫూర్తి కనిపిస్తుంది అన్నారు. అధికార మత్తులో ఉన్న మోడీ ప్రభుత్వం, ఈడి ద్వారా ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోంది. పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా నిరాధారమైన కేసులు మోపుతూ వారిని వేధిస్తున్నారు అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది ఇది ఎల్లకాలం నడవదు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేద్దాం అన్నారు.

# శంకరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు






**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మెరుగుమళ్ళ శంకరయ్య అకాల మరణం గ్రామ పంచాయతీ కార్మిక సంఘానికి తీరని లోటని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం నాడు జరిగిన శంకరయ్య సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. శంకరయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్( సిఐటీయు ) నాయకులు మంకాల బాలమ్మ, లింగయ్య, గణేష్,యాదయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శంభయ్య, నర్సింహా,సాయి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం లో యువకుల చేరిక:**

సిపిఎం ప్రజా కార్యక్రమాలకు ఆకర్షితులై వెలిమినేడు గ్రామంలో గురువారం నాడు పలువురు యువకులు ప్రజా సంఘాల్లో సభ్యులుగా చేరారు. సిపియం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ సమక్షంలో కూనూరు గణేష్ ఆధ్వర్యంలో పలువురు యువకులు చేరారు. ఈ సందర్భంగా నగేష్ వారికి ప్రజా సంఘాల కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్,దేశబోయిన నర్సింహా, మామిడి రాములు,అరూరి దుర్గయ్య, చిర్రబోయిన లింగయ్య,అరూరి నర్సింహా , వడ్డగాని మహేష్, గోలి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 27న వరంగల్ లో బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** భారత రాష్ట్ర సమితి 25వ సంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న"రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన కార్యక్రమంలో భాగంగా గురువారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని ఆయన నివాసం వద్ద సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# జవహర్ నగర్ లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ లో మౌనిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్న సహకారంతో రూ.15 లక్షలతో వేసిన సిసి రోడ్డును ఏఈ రాధాకృష్ణ, స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. అనంతరం కాలనీవాసులు రోడ్డు వేసినందుకు కార్పొరేటర్ కి సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. రాము ముదిరాజ్, ఎస్ఆర్ఎంటి వెంకటేష్, శ్రీనివాస్, జితేందర్, కీర్తి, ఉమారాణి, చిట్టీ, జయమ్మ, ఉమాడి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతి హాస్పటల్‌లో కార్డియాలజీ, గ్యాస్ట్రో లివర్ చికిత్సలకు ఆరోగ్యశ్రీ సేవలు

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** నల్గొండ జిల్లా ప్రజలకు గత 1992 నుండి మెరుగైన వైద్య సేవలు అందిస్తూ పేరు పొందిన మిర్యాలగూడలోని జ్యోతి హాస్పటల్ తాజాగా హృద్రోగం (కార్డియాలజీ), గ్యాస్ట్రో లివర్ సంబంధిత చికిత్సలకు ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చింది. గురువారం హాస్పటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి అధినేత డాక్టర్ మువ్వా రామారావు ఈ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు ఎల్లప్పుడు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం. ఇప్పుడు ఆరోగ్యశ్రీ ద్వారా గుండెకు సంబంధించిన పరీక్షలు, యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ, స్టంట్లు వంటి సేవలను ఉచితంగా అందిస్తున్నాం. కార్డియాలజీ సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయి," అని తెలిపారు. డాక్టర్ ఎం. వెంకటేష్ మాట్లాడుతూ, చాతి నొప్పి, శ్వాస సమస్యలు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్యలు, గుండె మంటల వంటి లక్షణాలున్నవారు జ్యోతి హాస్పటల్‌లో అత్యవసర చికిత్స పొందవచ్చని సూచించారు. గ్యాస్ట్రో లివర్ విభాగం సారథులు డాక్టర్ మువ్వా శ్రీహర్ష, డాక్టర్ ఆదిల్ భాషలు మాట్లాడుతూ, "ఆధునిక పరికరాలతో గ్యాస్ట్రో ఎండోస్కోపీ, కొలను స్కోప్ పరీక్షలు నిర్వహిస్తూ, గ్యాస్, పేగు సమస్యలు, మల విసర్జన, పేగు క్యాన్సర్, క్రోన్స్, కొలైటిస్ తదితర సమస్యలకు సమగ్ర చికిత్స అందిస్తున్నాం," అని తెలిపారు. గ్యాస్ట్రో ఐసీయూ, వెంటిలేటర్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఫర్టిలిటీ విభాగం నేతృత్వం వహిస్తున్న డాక్టర్లు జీవనజ్యోతి, డాక్టర్ అమూల్యలు మాట్లాడుతూ, సూపర్ స్పెషాలిటీ సంతాన సాఫల్య కేంద్రంలో 4కె హిస్టరోస్కోపీ, లాప్రోస్కోపీ, యాంబ్రియాలజీ ల్యాబ్ వంటి అత్యాధునిక వసతులు ఉన్నాయని వివరించారు. 28 ఏళ్ల అనుభవంతో కూడిన నిపుణుల బృందం ఇక్కడ సేవలందిస్తోందని తెలిపారు. మిర్యాలగూడ పట్టణం సహా పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మువ్వా రామారావు కోరారు.

# కక్షసాధింపుతోనే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు

**అక్రమ కేసులతో గాంధీ కుటుంబాన్ని లొంగదీసుకోవాలని ప్రధాని మోదీ ప్రయత్నం**

**టీపీసీసీ ఆధ్వర్యంలో బిజెపి రాజకీయ వేధింపులకు నిరసన**

**ఈడి కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదును ఖండిస్తూ నిరసిసగా గురువారం హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వ నాథం, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ ధర్నాలో పాల్గొని మోదీ ప్రభుత్వని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో మోడీ వేధిస్తున్నారని అన్నారు. నీ అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు. ఈడీ వచ్చినా..మోడీ వచ్చినా తగ్గేదేలే... రాహుల్ గాంధీ పై పెరుగుతున్న ఆరాధన చూడలేక, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక మా పార్టీ అగ్రనాయకులపై కక్షపూరిత కేసులు బనాయిస్తున్నారని అని అన్నారు.

బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెట్టే పనిలో ఉన్నారని అన్నారు. స్వాతంత్ర సమరంలో త్యాగం చేసి, భారతదేశ సర్వసంపదను సమకూర్చినది కాంగ్రెస్ పార్టీ అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై పేర్లను ఛార్జిషీట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కాంగ్రెస్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఈడీకి వ్యతిరేకంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నిరసన

**నాంపల్లి ఈడి కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరిన కూకట్పల్లి కాంగ్రెస్ నేతలు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ చార్జ్‌షీట్‌లో చేర్చిన ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ వద్ద మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా సమీకరమయ్యారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈడీ ఆఫీసు ముట్టడికి కార్యకర్తలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు బీజేపీ అవి జేబు సంస్థలుగా మారుస్తోందని మండిపడ్డారు. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూకట్‌పల్లి నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు "ఈడీ డౌన్ డౌన్", "మోడీ డౌన్ డౌన్", "అమిత్ షా డౌన్ డౌన్" నినాదాలు చేస్తూ నాంపల్లి ఈడీ కార్యాలయంపై ముట్టడికి బయలుదేరారు. ఈ నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సాదు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రేష్మ నాయుడు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మేకల రమేష్, మగ్దుం భాయ్, నితీష్ గౌడ్, శివ చౌదరి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





## పోచం రెడ్డి నారాయణరెడ్డి దశదినకర్మ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండలం నిమ్మ తోట బావి గ్రామంలో పోచంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, నాంపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, మహ్మ దాపురం మాజీ సర్పంచ్ మల్లిరెడ్డి చంద్రారెడ్డి, మండల నాయకులు దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, ముమ్మడి కృష్ణా రెడ్డి, సీనియర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ ఆర్చరీ స్పోర్ట్స్ మీట్ కు ఎంపిక ఐన: కర్నాటి అక్షిత





సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 17(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల పుట్టపాక గ్రామానికి చెందిన కర్నాటి అక్షిత హైదరాబాద్ లోని కంచన్ బాగ్ కేంద్రీయ విద్యాలయంలో విద్యను అభ్యసిస్తుంది,ఈ నేల ఏప్రిల్ 15నుండి 17 వరకు జరిగిన 54వ కెవిఎస్ రీజినల్ స్పోర్ట్స్ మీట్ - 2025ఆర్చరీ చాంపియన్షిప్ లో 70,60,50 %d%,30 మీటర్ల విభాగంలో విజేతగా నిలిచి జాతీయ ఆర్చరీ స్పోర్ట్స్ మీట్ కు ఎంపిక అయింది. గత సంవత్సరం జాతీయ స్థాయిలో బ్రౌన్స్ మెడల్ సాధించింది.

## మణికొండ మున్సిపాలిటీలో కుప్పలుకుప్పలుగా పేరుకుపోతున్న సమస్యలు

### పట్టించుకోని అధికారులు

### బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని గురువారం లాలమ్మ గార్డెన్స్ రోడ్డు నెంబర్ 3లో పర్యటించారు. ఐద్ద వృద్ధులలో ఉన్న ఖాళీ స్థలాలలో పాములు ఉన్నాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. శ్రీరామ్‌నగర్ వీధి నెంబర్ 4లో సైతం సందర్శించి మెడల్లోనే కుప్ప తొట్టిగా పరిణీత వెందినట్లు చెత్తచెదారంతో వీధి మొత్తం ఉన్నదని, ఎప్పుడో కాలనీ మొదట్లో చిన్నపాటి పైపులైన్ డ్రైనేజీ వేయడం జరిగిందన్నారు. ఈ డ్రైనేజీ పైపులైన్ ప్రస్తుతం సరిపోవడం లేదని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. డ్రైనేజీ పైపులైన్‌ను మార్చి కొత్త పైపులైన్‌ను వేయాలన్నారు. వీధిదీపాలు సరిగ్గా వెలడం లేదని వీటిని మరమ్మత్తులు చేయాలన్నారు. పవర్ ఫ్లక్చుయేషన్ తీవ్రంగా ఉన్నదని వాపోతూ అందువలన ఇంటిలోని విలువైన పరికరాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇంటి ముందు వివిధ రకాల కే బుల్ వైర్లతో ముడిపడి ఉన్నాయన్నారు. చెట్లులేమా ట్రిమ్మింగ్ చేయనందున సమస్యలు ఇబ్బడిముబ్బడి అవుతున్నాయన్నారు. మణికొండ మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చడానికి ఆస్తిపన్ను జీహెచ్ఎంసీ కంటే రెండుమూడు రెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ అధికారులను ప్రజల బాగోగులపై లేదని తీవ్ర అసంతృప్తితో అభిప్రాయాన్ని వెల్లగక్కారు. కుక్కలమయమైన వీధి దారుల గుండా వెళ్లడం పిల్లలకు, పెద్దలకు గగనమైనదని వాపోయారు. మంచినీటి సరఫరా వేలాపాలాలేకుండా లైన్‌మెన్ ఇష్టారాజ్యంగా సాగుతున్నదని స్థానిక ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు నెంబర్ 3లో నీటి సరఫరా సమయంలో లీకేజీ వస్తుందని తెలిపినను అధికారులు అశ్రద్ధ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ముక్తకంఠంతో తెలియజేసిన విషయాలపై రేణుకా ఎల్లమ్మ గుడికి ఎదురుగా వైన్‌షాప్, ఇటు వైపు బార్ అండ్ రెస్టారెంట్ మధ్యలో హోటల్‌కు అనుమతి ఇవ్వడంతో అట్టి కూడలి సాయంత్రం కాగానే కిక్కిరిసిన వాహనాలతో వెళ్లడానికి స్థలం సరిపోక ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, బుద్దోలు బాబు, మాల్యాద్రినాయుడు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, హరి, యాలాల కిరణ్, భానుచందర్, బొడ్డు శ్రీధర్, రాజు, బాలాజీ తదితరులున్నారు.

# రైతుల భూములకు భూ భారతి భరోసా చట్టం –కలెక్టర్ ఇలా త్రిపాఠి







నల్లగొండ(క్రైమ్ మిర్రర్): రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరయ్యారు.. రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.. ధరణి పోర్టల్ లో పరిష్కారం లేని అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఒకవేళ పరిష్కరించలేక పోతే చలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూ భారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ, భూ భారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు తప్పకుండా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరి రావు, డిప్యూటీ తాసిల్దార్ అర్షద్, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు..

# మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## సిఐటియు చౌటుప్పల్ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం

### సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం




చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు చౌటుప్పల్ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని తెలియజేశారు. నేటికి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. 8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల పై, స్కీం వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం నేటికి 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐ యన్ టి యు సి, హెచ్ యం యస్, ఐఎఫ్టీయు, టి ఆర్ యస్ కె వి లాంటి జాతీయ , రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని తెలిపారు. కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, జిల్లా కమిటి సభ్యులు బత్తుల దాసు, ప్రతిష్ట యూనియన్ నాయకులు జనరల్ సెక్రటరీ గడ్డం వెంకటేశం , భవన నిర్మాణ సంఘం నాయకులు కలకుంట్ల శివ , నెల్లికంటి నర్సింహ, జాజుల భిక్షపతి , ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు దేవయ్య, కోటయ్య, గ్రామ పంచాయితీ యూనియన్ మాండ్ర శ్రీను, పాపయ్య, ప్రతిష్ఠ యూనియన్ నాయకులు డివియం, యాదయ్య, శ్రీనివాసులు, గోవర్ధన్ , దేవేందర్ రెడ్డి , అంజయ్య , రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పని చేయాలి

- అధికారులను ఉద్దేశించి ఎమ్మెల్యే హెచ్చరిక
- ప్రతి 48 గంటలకు సమీక్ష సమావేశం
- వీధి దీపాలు, డ్రైనేజ్, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి
- మూడు నెలల్లో పట్టణంలో మార్పు తప్పనిసరిగా కనిపించాలి
- ప్రజల్లో నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణ స్పందన అవసరం



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ పనులపై ఇకపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పట్టణంలోని పారిశుధ్యం, మురుగు కాలువలు, తాగునీటి సరఫరా, విద్యుత్, వీధిదీపాలు, దోమల సమస్య వంటి అంశాలపై చర్చించామని వారు వెల్లడించారు. ప్రజలు అధికంగా సంచరించే డాక్టర్స్ కాలనీ, కూరగాయల మార్కెట్, బస్టాండ్ వంటి ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు, చెత్త సమస్యలు లేకుండా శుభ్రత పాటించాలని సూచించారు.వీధిదీపాలు లేని వార్డుల్లో తక్షణమే వాటిని ఏర్పాటు చేయాలని, ముఖ్య కాలువలను జెసిబిలతో పూర్తిగా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, పట్టణంలో ఎక్కడ నీటి సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు."ప్రతి సమావేశంలో మేము సూచనలు ఇస్తున్నా పట్టణంలో గణనీయమైన మార్పు కనిపించట్లేదు. పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై తగిన చర్యలు తప్పవు," అని ఎమ్మెల్యే బిఎల్ఆర్ హెచ్చరించారు.ఇకపై 48 గంటలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించి, ప్రతి రోజు చేసిన పనులపై నివేదిక ఇవ్వాలని సూచించారు. మూడు నెలల్లో పట్టణంలో స్పష్టమైన మార్పు కన్పించాల్సిందిగా, ప్రజల ఫిర్యాదులకు తావులేకుండా పనిచేయాలని అధికారులను కోరారు.సమీక్ష సమావేశంలో తహసీల్దార్ ఎన్. హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎం.డి. యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టీపీఓ సోమయ్య, టిపిఎస్ అంజయ్య,రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, శానిటరి ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎం.డి. జాఫర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టల్ దేశానికి రోల్డ్ మోడల్ గా నిలుస్తుంది

## రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ కార్పొరేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.





నారాయణపేట ,ప్రతినిధి ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) దేశంలో భూభారతి చట్టం రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్ర పోకుండా మేధావులతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. భూభారతి చట్టం పై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టానికి, భుభారతి చట్టానికి ఎంతో తేడా ఉందని, భూభారతి చట్టం రైతు భూ సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని ప్రతి పక్ష శాసన సభ్యులే అసెంబ్లీలో తనను అడిగారని, కానీ ప్రతి పక్ష నేత శాసన సభలో భూభారతి చట్టానికి ఆమోదం తెలపకుండా అడ్డుపడ్డారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూభారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. రైతుకు,భూమికి మధ్య ఉన్న బంధాన్ని ఈ చట్టం ధృడం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ధరణితో వేలాది ఎకరాలను కొల్లకొడితే, భూ భారతి ద్వారా అర్హులైన పేదలకు భూములు పంచాలనే ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ వీఆర్వో వ్యవస్థను కుప్ప కూల్చిందని, కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని నియమించి, అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాల్లో ఇలాంటి భూ సమస్య ఉన్నా అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్యను పరిష్కరించడమే భూభారతి ముఖ్య ఉద్దేశమన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. మొదటి విడత 6 వేల మంది లైసెన్స్ డ్ సర్వేయర్లను ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇచ్చి మ్యాప్ పై సర్వేయర్ సంతకంతో కంప్యూటర్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో, మనస్సాక్షిగా పేదవారికి మేలు చేయాలని అద్భుతమైన ఈ చట్టాన్ని చేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే కలెక్టర్లను పిలిచి భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారన్నారు. మొదటగా 4 మండలాలను పైలెట్ గా తీసుకున్నామని, మే 1 నుంచి రాష్ట్రంలోని అన్ని మండలాలకు జిల్లా కలెక్టర్లు వెళ్లి ఈ చట్టం గురించి ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. అయితే జూన్ 2 లోపు ఎంపిక చేసిన మొదటి నాలుగు పైలెట్ గ్రామాల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారులే రైతుల వద్దకు వస్తారన్నారు. భవిషత్తు లో ఇబ్బందులు రాకుండా ప్రతి రైతుకు పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. తాము అమలు చేస్తున్న కొత్త భూభారతి చట్టాన్ని ప్రతిపక్షం లో ఉన్న వాళ్లు కూడా వినియోగించుకోవచ్చని మంత్రి సూచించారు. తమ భూ సమస్యల గురించి తనతో చెప్పిన ప్రతి పక్ష ఎమ్మెల్యేలు, చెప్పని వారు కూడా కొత్త చట్టం వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవచ్చని సలహా ఇచ్చారు. ధరణితో ప్రజలకు ఎంతో ఘోష పెట్టారో భూ భారతి అమలు లోకి వచ్చిన తర్వాత తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ఏదైనా మంచి పని చేస్తే మంచి చేసిందని చెప్పకపోయినా పర్వాలేదు కానీ.. మంచిని చెడుగా చెప్పి ప్రచారం చేస్తే మాత్రం ప్రతిపక్షానికి వచ్చే ఎన్నికలలో రెండు అంకెల సీట్లు కూడా రావని, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల మాదిరిగా శాసన సభ ఎన్నికలలో రిపీట్ అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం ఉర్ చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ఈ నెల 14 న ప్రారంభించిందని, అందులో భాగంగా నారాయణ పేట జిల్లాలోని మద్దూరు మండలాన్ని పైలెట్ మండలము గా ఎంపిక చేసిందని తెలిపారు. భూ పరిపాలనలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పోర్టల్ ను జిల్లా అధికార యంత్రాంగం, ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తామని చెప్పారు. సమస్యల తక్షణ పరిష్కారంలో భాగంగా తీసుకొచ్చిన ఈ సంస్కరణలు అమలు చేసేందుకు నారాయణపేట జిల్లాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీ, రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రజల తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి, భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవిన్యూ శాఖ, జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐ ఏ ఎస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రెవిన్యూ శాఖ,సీసీ ఎల్ ఏ సెక్రెటరీ మంద మకరంద్ %ఖూూ%,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, న్యాయవాది భూమి సునీల్, ఆర్డీఓ రామచందర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,మద్దూరు సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



## డిగ్గి టీవి పై చర్యలు తీసుకోవాలని సీసీఎస్ పోలీసులకు పిర్యాదు

**నూతనకల్ క్రైమ్ మిర్రర్ :** సీఎం రేవంత్ రెడ్డిని భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి దూషించినట్టు డిగ్గీ టీవీ పేరడిలో ఆడియో ఎడిటింగ్ చేసి ఎక్స్ లో పోస్ట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ యాదవ్, వంగాల వెంకన్న, సూర్యాపేట డిసిసి ఉపాధ్యక్షుడు యాస జనతా రెడ్డి గురువారం సిసిఎస్ డిసిసి కి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసత్య వ్యాఖ్యలను ప్రసారం చేసి తప్పుడు విధానాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనాటి కార్యక్రమంలో మంచాల మనోజ్ యాదవ్, ప్రేమ్ కుమార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం సందర్శన

### యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు

సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 17(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సహకారంతో అభయ పౌండేషన్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం గత మూడు నెలలుగా శిక్షణ నిర్వహిస్తున్నారు. శుక్రవారం శిక్షణ శిబిరం పూర్తి కానున్నది. గురువారం శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు 38 మంది మహిళలు శిక్షణ పొందుతున్నారని శనివారం రోజున శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు, సబ్సిడీ కింద కుట్టు మిషన్లు అభయ ఫౌండేషన్ తరుపున అందిస్తామని అన్నారు.శిక్షణ కేంద్రానికి సహకరించినటువంటి ఉప్పల లింగస్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో శికిలామెట్ల శివప్రసాద్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, బానోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు





## పోషకాహారంతోనే ఆరోగ్య జీవితం : సూపర్వైజర్ పద్మ

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని అర్బన్ ప్రాజెక్టు సూపర్వైజర్ సిహెచ్. పద్మ తెలిపారు. గురువారం సీతారాంపురం సెక్టార్‌లోని అంగన్వాడీ కేంద్రం (1-3) లో నిర్వహించిన పోషకాహార ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 0-6 సంవత్సరాల వయసున్న పిల్లల బరువు, ఎత్తు వంటి విషయాలను పరీక్షించి వారి పోషణ స్థితిని అంచనా వేసినట్లు తెలిపారు. ఆకలి పరీక్షలు నిర్వహించి, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు తగిన సూచనలు ఇచ్చినట్లు చెప్పారు.వయసుకు అనుగుణంగా బరువు, ఎత్తు ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రోత్ మానిటరింగ్‌పై అవగాహన పెంచాలని సూచించారు. ప్రత్యేకంగా ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. "తల్లిపాలు 6 నెలల వరకూ మాత్రమే ఇవ్వాలి, ఆ తర్వాత 6-24 నెలల పాటు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, శేషు, మని, నాగమణి, విజయ, గౌస్య, నజీమా, షబానా, షాహిన్, మేరాజ్, ఆయా శైలజ, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా వర్కర్ నాగమణి, ఆర్పీ సభ్యులు లక్ష్మీ ప్రసన్న, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు మోహనలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి




**నూతనకల్ క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం 67వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, నూతనకల్ పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని , విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములు నాయక్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అభేదా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి : శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డును గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), సబ్ కలెక్టర్ ఎం.నారాయన్ అమిత్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మార్కెట్ యార్డు పరిసరాల్లోని ఐకెపి మార్కెట్‌ను పరిశీలించి, ధాన్యం విక్రయానికి వచ్చిన రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించిన అనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మార్కెట్‌లో నూతన గోదాముల నిర్మాణంపై చర్చ జరిగిందని తెలిపారు.శనివారం, మంగళవారం జరుగుతున్న సంతల కోసం రైతులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే అదనపు వసతులు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మరియు చిన్న కొడప్గల్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని గురువారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతులు జొన్నలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని,దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని,రైతుల తమ పంటను ఆరబెట్టుకొని మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలని,మద్దతు ధర రూ.3371 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్,వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(చిల్లర్గి) చైర్మన్ శపథం రెడ్డి,వైస్ చైర్మన్ దకూరి వెంకట్ రెడ్డి,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగా హన్మండ్లు,సొసైటీ డైరెక్టర్లు,సొసైటీ సీఈఓ సంతోష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు,పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.

ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188

# పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి

**ఆరు గ్యారెంటీల మాయమాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**గెలుపు, ఓటమలు సహజం పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు మీద మొదటి ఓటు వేశా**

**అందరికీ అండగా ఉంటాం. బీఆర్ఎస్ తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తుంది**

**బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి.**

**పాలేరు నియోజకవర్గ స్థాయి పార్టీ సన్నాహక సమావేశం లో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం (క్రైం మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి, సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు, బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నాడు తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్లు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువత కు ఇచ్చిన హామీలు, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్పకుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటమలు సహజమని గెలుపు చూశాం, ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పార్లమెంట్ లో తెలంగాణ బిడ్డగా లోక్ సభలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన వాడినని ఆయన గుర్తు చేశారు. ఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల్ల%శీ% వేణుగోపాల్, ఉన్న%శీ% బ్రహ్మయ్య, వేముల వీరయ్య గారు, మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## న్యాయవాది ఎం కిషోర్ పై దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ లాయర్ల నిరసన

**చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు: బాల్యం వెంకటాచలం**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట కోర్టు న్యాయవాది ఎం కిషోర్ పై ప్రైవేటు వ్యక్తుల దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ కోర్టు ముందు లాయర్లు గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి మాట్లాడుతూ... రోజు రోజుకీ న్యాయావాదుల పై దాడులు పెరిగిపోతున్నాయని వెంటనే న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల మీద దాడులు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, కోశాధికారి జల్లా రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, లేడీ రిప్రజెంటేటివ్ జ్యోతి, కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాషా, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, తాడూరి పరమేష్, శ్రీశైలం, కానుగుల వెంకటయ్య, గర్దాస్ రాఘువేంద్ర , భరత్ చంద్ర, మేడి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరి ఆత్మహత్య కేసు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎంసీపీఐయూ డిమాండ్**



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మాదిగ యువతి ధర్మారపు మల్లేశ్వరి కుటుంబాన్ని గురువారం ఎంసీపీఐయు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ, నిడమనూరు మండలం బొక్కమంతులపాడు గ్రామానికి చెందిన మల్లేశ్వరి ఆత్మహత్యకు కారణమైన జానారెడ్డి, అతనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్లేశ్వరి కేసును ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద హత్య, అత్యాచార కేసుగా నమోదు చేసి, బాధ్యులను శిక్షించాలని కోరారు. ఎస్సీ యువతులపై ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రియుడి మోసానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డ మల్లేశ్వరి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా సాయం చేయడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీరాంబాబు, విజయ్, ప్రశాంత్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగపాడు గ్రామంలో పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు గ్రామంలో గురువారం రోజు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 551 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ టీకా కార్యక్రమంలో తుంగపాడు,ఆలగడప గ్రామాల పశువైద్యులు డా. చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్, డా. నాయిని దుర్గారమాదేవి కీలక పాత్ర పోషించారు. అలాగే విఎల్ఓ ఎం.ఎన్. నజీర్, జెవిఓలు ఎం.ఎ. జానీపాషా, కృష్ణ, ఎల్ఎస్ఎలు శ్రీకాంత్, సుభానా, రమ్య, నాగేందర్, నాగరాజు, ఓఎస్ నరసయ్య, నారాయణ శ్యామ్, వాలినియ, శ్రీను, ప్రభాకర్, సందీప్, విజయేందర్, అశోక్, హరి తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

**వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి**

**పి.ఎ.సి.ఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి**





**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మసీదు గూడెం, నక్కలగూడెం, పెద్ద కొండూరు, ఏఎంసి చౌటుప్పల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య లు ప్రారంభించారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ... రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ, రాళ్లు, రంగు మారిన ధాన్యం లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు. రైతులు పంట నమోదు చేసుకొని వారు సంబంధిత గ్రామ ఏఈఓ లను సంప్రదించి తమ పంటను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింకు లేని వాళ్ళు ఆధార్ సెంటర్లో ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ లు తీసుకురావాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించగలరని కోరారు. అనంతరం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో సివిల్ సప్లై నుంచి వచ్చిన నూతన తాలుపట్టే మిషన్ ను ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో హరికృష్ణ లు రైతుల సమక్షంలో ప్రారంభించారు. అదేవిధంగా 2025 ఏప్రిల్ 18 న ఉదయం 8.00 గంటలకు గుండ్ల బావి, 8:30 గంటలకు పంతంగి, 9.00 గంటలకు అంకిరెడ్డిగూడెం,10.00 గంటలకు తాళ్ల సింగారం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను %ఇజజదీ% డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడతాయని సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. కాబట్టి సకాలంలో ఆయా ప్రాంత కొనుగోలు కేంద్రాల పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, డైరెక్టర్స్ ధూర్క కృష్ణ , గుండెబోయిన రూపమ్మ మల్లయ్య, ఏఎంసి డైరెక్టర్స్ కాటేపల్లి నవీన్, పబ్బు శ్రీకాంత్ , గజ్జెల కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి , మాజీ ఏఎంసి చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ లు వాకిటి భూపాల్ రెడ్డి , బద్దం పాండు రెడ్డి, సుర్వి మల్లేష్ పాశం, సంజయ్ , గుండు మల్లయ్య అల్మాస్ పేట కృష్ణా, మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య, మాజీ ఎంపిటిసి కొండల్ రెడ్డి, జక్కడి జయేందర్ రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, యాస అశోక్ రెడ్డి, బక్క శ్రీనాథ్, కొత్త పర్వతాలు , ఢిల్లీ మాధవరెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, సుర్కంటి రాంరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, వెలుగ రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కామిశెట్టి శైలజాభాస్కర్, సందగళ్ళ విజయ, బాబా షరీఫ్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, షాదీ ఖానా చైర్మన్ కరీం, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మొగుదాల రమేష్ గౌడ్, దేరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుర్కంటి శంకర్ రెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఏఈఓ కృష్ణ, దామెర ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం ఉద్యమానికి దిగిన నాయకులు –ప్రభుత్వంపై విమర్శలు వెల్లువ



గండిపేట్ ( క్రైమ్ మిర్రర్ ) : రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశం కాటేదాన్ లోని పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సర్కిల్ ప్రజలు వేసవి మొదలకముందే తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటింటికి సరఫరా అవుతున్న నీరు గంటసేపు మాత్రమే రావడంతో పాటు లో ప్రెషర్ వల్ల త్రాగడానికి కూడా తగిన నీరు రావడం లేదు. అంతేకాదు, అన్ని డివిజన్లలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేక మురుగు నీరు రోడ్లపైకి రావడం, కొంత ప్రాంతాల్లో మంచి నీటి లైన్‌తో డ్రైనేజ్ లైన్ కలవడం వల్ల కలుషిత నీరు ప్రజలకు అందుతోంది. ఈ నేపథ్యంలో, ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తేదీ 19 వ తేది న (శనివారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు బుద్వేల్ సమీపంలోని సర్కిల్ వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతూ, సర్కిల్



స్థాయి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మైలార్డ్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డ, జిల్లా కార్యదర్శి మొంద్రా కొమురయ్య, జోగి రవి, కాడెం సుధాకర్,అడిగా రాజు, డి. సత్యనారాయణ,సోల్కర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,ఎన్.జగన్, రావుల భాస్కర్, రాచూరి రాజశేఖర్, అడికె జనార్ధన్, ఎస్. విజయ్ కుమార్, జి. బాబురావు, నిఖిల్, ఎస్. వెంకటేష్, బుచ్చిరెడ్డి, వెంకటరమణ గుప్తా, బొమ్మరాజు నరసింహ, మధుసూదన్ రెడ్డి, ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

### 21,22 తేదీల్లో ఖారారైనట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూ(డ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది.



## కాశ్మీర్‌పై మరోమారు పాక్ ప్రేలాపనలు

### దానిని విస్మరించలేమన్న పాక్ ఆర్మీ చీఫ్

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత్ గతంలో చేసిన తప్పిదాల కారణంగా కాశీ÷-మర్ విషయంలో నేటికీ అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. అనేక సందర్భాల్లో పాక్‌ను కట్టిపడేసే అవకాశం వచ్చినా, బంగ్లా విముక్తి సమయంలో అవకాశం వచ్చినా చేజార్చుకుంది. ఆక్రమిత కాశ్మీర్‌ను ఆనాడే లాగేసుకుని ఉంటే ఇవాళ ఈ సమస్య ఉండేది కాదు. ఇవన్నీ మరచి పాక్ తన వక్రబుద్ధిని వదలుకోవడం లేదు. అంతర్జాతీయ వేదికలపై ఎన్ని సార్లు ఎదురుదెబ్బలు తాకినా పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. అదేపనిగా కాశ్మీర్ విషయంలో నానా గడ్డి కరుస్తోంది. జమ్మూకశ్మీర్ పేరు చెప్పి, భారత్‌ను నిందలపాలు చేయాలని పాకులాడి బోర్లా పడుతున్నా దాని వక్ర బుద్ధి మారడం లేదు. తాజాగా పాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మునీర్ మాట్లాడారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు-కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందని మాట్లాడారు. ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పాకిస్థాన్‌కు పెట్టుబడులు రాకపోవచ్చని చాలామంది భయపడుతున్నారు. ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా..?అంటూ భారత సైన్యాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్‌కు బలోచిస్థాన్ గర్వకారణమన్నారు. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. దీనిపై తరచూ పాక్ ఇదే విధంగా మాట్లాడుతోంది. నిజంగానే ఆక్రమిత కాశ్మీర్ గురించి మనం పోరాటం చేస్తే తప్ప ఇది సమసి పోయేలా లేదు. పాక్‌ను ఎండగట్టాలంటే ఆక్రమిత కాశ్మీర్ గురించి పోరాడాలి. అప్పుడే పాక్‌ను కంట్రోల్ చేయగలమని గుర్తించాలి.

## యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

### తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు- దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటు-న్నట్లు- సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీ-జీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టు-బడులు వచ్చాయి.

# ముందే వస్తానని... డుమ్మా కొట్టిన విజయసాయి

### సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం

### మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపి



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు- సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు డుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు-ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం కుంభకోణంపై మీడియా అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు- చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవా-క్కై-÷-కన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు- సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి.

## గోశాల వ్యవహారంతో ఉద్రిక్తత



### భూమనకు సవాల్ విసిరిన టిడిపి

### మందీమార్బలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన

### భారీగా కార్యకర్తలతో రాకుండా అడ్డుకున్న పోలీసులు

### తోక ముడిచాంటూ భూమన ఎదురుదాడి

**తిరుపతి, (క్రైమ్ మిర్రర్):** టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని.. టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు భారీగా మోహరించారు. గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు.గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలకు గుంపులుగా రావద్దని వైసీపీ నేతలకు తిరుపతి పోలీసుల సూచించారు. గోశాలలో గోవుల మృతికి సంబంధించి కూటమి ప్రజా ప్రతినిధులు.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సవాళ్లపై పోలీసు శాఖ గురువారం ఈ ప్రకటన విడుదల చేసింది. కార్యకర్తలతో కాకుండా గన్ మెన్‌లతో గోశాలను సందర్శించి, మీడియాతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెళ్లిపోవాలని భూమన కరుణాకరరెడ్డికి పోలీసులు సూచించారు. శాంతి ర్యాలీ పేరుతో వందలాది కార్యకర్తలతో కాకుండా గన్ మెన్ లతో గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడవచ్చని కూటమి ఎమ్మెల్యేలు, నాయకులను పోలీసులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి నుంచే తనను, తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని మాజీ ఛైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యాభై మందికి పైగా పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారని, తిరుపతి ఎస్పీ గోశాలలోని నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎస్పీతో కూడా ప్రభుత్వం అబద్ధం చెప్పిందని భూమన పేర్కొన్నారు. తమని గోశాల వద్దకు పంపలేదని, అందుకే రోడ్డుపై బైఠాయించామని భూమన చెప్పారు. ఎస్పీ గోశాలపై కూటమి నేతలు, భూమన పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గోశాల రావాలని సవాల్ విసిరిన వెంటనే నేను సిద్ధం అంటూ చాలెంజ్ స్వీకరించాను. నాతో సహా మా నేతలందరినీ హౌస్ అరెస్టు చేశారు. యాభై మందికి పైగా పోలీసులు నా ఇంటిని చుట్టుముట్టారు. నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారు. మమ్మల్ని వెళ్ళకుండా అడుగుఅడగునా అడ్డుకున్నారు. నాకు ఫోన్ చేసి గోశాలకు రావాలని ఎమ్మెల్యేలు కోరారు, వస్తానని వారికీ చెప్పాను. నాకు సవాల్ విసిరిన పల్లా శ్రీనివాస్ రాకుండా తోకముడిచారని అన్నారు.

## దొడ్డిదారిని దోచుకుంటున్న కూటమి సర్కార్

### వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ విమర్శ

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** చంద్రబాబు హయాంలో వెలుగులు అనేవే ఉండవని.. ఆయన పేరు వినగానే గుర్రాలతో తొక్కించటం, తుపాకులతో కాల్చడం వంటివి గుర్తొస్తాయంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఈ పది నెలల్లోనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో జనాన్ని పీడిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం దొడ్డిదారిన దోచుకుంటుందని ధ్వజమెత్తారు. సర్దుబాటు-ఛార్జీలు, టైం ఆఫ్ ది డే పేరుతో కొత్తరకం దోపిడీ మొదలు పెట్టారు. ప్రతి యూనిట్‌కి రూ.40 పైసలు చొప్పున పెంచి దోచుకుంటు-న్నారు. రూ. 4 వేల కోట్లు- ఈ కొత్త రూపంలో వసూలు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో ప్రజల మీద భారం లేకుండా చేశారు. చంద్రబాబు వచ్చాక వీర బాదుడు బాదుతున్నారు. కరెంటు- వాడుకునేది తక్కువ, బిల్లుల మోత ఎక్కువగా ఉంది. అదనపు ఛార్జీలపై వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని అరుణ్‌కుమార్ పేర్కొన్నారు.

## మేయర్ అవిశ్వాస తీర్మానం పారదర్శకంగా సాగాలి

### కలెక్టర్‌ను కలిసి విన్నవించిన గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, (క్రైమ్ మిర్రర్):** జీవీఎంసీ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానంపై జరిగే ఓటింగ్‌లో పారదర్శకత పాటించాలని వైఎస్సార్‌సీపీ బృందం కలెక్టర్‌ను కోరింది. కూటమి ప్రలోభాలతో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ప్రయత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. జీవీఎంసీ పరిసరాల్లోకి కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో తప్ప ఇతరులకు అనుమతి ఇవొద్దని కలెక్టర్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. జీవీఎంసీ మేయర్‌పై అవిశ్వాసం ఇచ్చిన నేపథ్యంలో అనేక అనుమానాలు ఉన్నాయని.. సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలన్నారు.

## ఆదినారాయణపై ఫిర్యాదు

**కడప, (క్రైమ్ మిర్రర్):** జమ్మలమడుగులో పారిశ్రామికవేత్తలపై కూటమి నేతల అరాచకం మరింత పెరిగిందని, స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరుల దాదాగిరితారాస్తాయికి చేరిందని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదినారాయణరెడ్డి అరాచకంపై జిల్లా కలెక్టర్‌కు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. వివరాల ప్రకారం.. జమ్మలమడుగులో అన్ని కాంట్రాక్టులు తమకే కావాలంటూ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీకి కూటమి నేతలు అల్టిమేటం జారీ చేశారు. ఈ మేరకు స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరుల దాదాగిరి చేస్తున్నారు.

# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం... జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ

## భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం




**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం ఇంచార్జ్ కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)2025 పై అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ-సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడాప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుందన్నారు.

పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరపున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఎంపిడివో ఎర్రయ్య, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### రైతులు ధాన్యం దలార్లకు అమ్మి నష్టపోవద్దు

### నాంపల్లి మండల తాసిల్దార్ గుగులోతు దేవా సింగ్



**క్రైమ్ మిర్రర్,నాంపల్లి :** నాంపల్లి మండల ఫెడ్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో నాంపల్లి మండల పరిధిలోని చిట్టం పాడు సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గట్ల మల్లె పల్లి లో దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాంపల్లి మండల తాసిల్దార్ గుగులోతు దేవా సింగ్ గురు వారం ప్రారంభించారు. అనంతరం వారు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని, తేమ శాతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మద్దతు ధర ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే లభిస్తుందన్నారు. రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని, సూచించారు, రైతులు ధాన్యం తెచ్చేటప్పుడు పెళ్ళ, తాలు లేకుండా తీసుకురావాలని, వడ్ల తేమ శాతం 17% వచ్చేటట్లు ఆరబెట్టినట్లయితే తొందరగా మీ ధాన్యం మిల్లుకు పంపించినచో మీ ఖాతాలో వెంటనే డబ్బులు పడతాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జ్ పూదరి పురుషోత్తం, సి ఇ ఓ మాధవ రెడ్డి, ఎఫ్ పి సి డైరెక్టర్ గొల్ల బోయిన వెంకటయ్య, చంద్రశేఖర్, రాములు, బేసిక్ సంస్థ డివిజన్ ఇంచార్జ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

## మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్

సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## లుసిఫర్-2 మోహన్‌లాల్ రెమ్యునరేషన్ ఎంతో తెలుసా..?




మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్. ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. 'లూసిఫర్ 2: ఎంపురాన్' కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థోర్న్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకోచ్చాడు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.